విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి నెం. 5
గురువారం 9, మే, 2024

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

## సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - మల్కాపురం: విశాఖ పశ్చిమ శాసనసభ నియోజక వర్గం పరిధిలోని పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం ఏరియాలో నగరాలు వీధి, జాలారి వీధి, హరిజన వీధి, రెడ్డి వీధి, పల్లి వీధి ప్రాంతాల్లో విశాఖ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం ఇండియా వేదిక సీపీఐ అభ్యర్థి అత్తిలి విమలని కంకి కొడవలికి, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి పి.సత్యారెడ్డిని హస్తం గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం సంవత్స రానికి 2 కోట్ల ఉద్యోగాలు, నల్లధనం వెనక్కి తీసుకొచ్చి పేదవాళ్ళ ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేస్తామని 140 కోట్ల దేశ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. విశాఖకు రైల్వే జోన్ ఇస్తామన్న హామీ అమలు కాలేదని, ఉక్కు కర్మాకారం ప్రైవేట్ పరం చేసి లక్షమంది ప్రజలకు అన్యాయం చేసిందని, రాష్ట్రంలో వైసీపీ, బీజేపీ, టీడీపీ, జనసేన ఒక్కటేనని, అందుకే వారందరినీ ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కార్యవర్గ సభ్యులు జి.రాంబాబు, నాయకులు పోతిన రాము, కె.వనజాక్షి, పి.సూర్య పద్మ, జి.జయ, పి.గాయత్రి, గండి అప్పారావు, డి.గోపి, విద్యార్థి నాయకులు ఫణీంద్ర, మస్తాన్, యుగంధర్, బాబ్జి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# నోటుకు ఓట్లు అమ్ముకోవద్దు

## జై భారత్ అభ్యర్థి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మర్రిపాలెం నుండి ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు జై భారత్ పార్టీలో చేరి విశాఖ నార్త్ అసెంబ్లీ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణకి తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా డమ్మీ ఈవీఎంలు చూపించి ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. అలాగే ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేయాలని, తమ దగ్గర అక్రమంగా సంపాదించిన డబ్బులు లేవని, తాను ఓట్లు కొనలేనని, ఓట్లు కొనే ఉద్దేశం తనకు లేదని, అలాగే మీరు కూడా ఓటుకు అమ్ముడు పోవద్దన్నారు. మీ జీవితాలను నోటుకి తాకట్టు పెట్టొద్దన్నారు. వెయ్యి రూపాయలకు, రెండు వేలకు ఓటు అమ్ముకుంటే ఐదు సంవత్సరాలపాటు వారు చేసే అక్రమాలను, దౌర్జన్యాలను భరిం చాల్సి వస్తుందని, అందువల్ల మీకు రక్షకులు కావాలో, భక్షకులు కావాలో, ఆలోచించి ఓటు వేయాలని టార్చ్ లైట్‌పై ఓటు వేసి తనకు మద్దతు తెలియజేయాలని, తను గెలిచిన తర్వాత మీ అందరి సమస్యలు పరిష్కరించి మంచి భవిష్యత్తు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

# చందనోత్సవంలో సాధారణ భక్తులకు పెద్దపీట

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ ఈ ఏడాది చందనోత్సవ వేడుకలను నిర్వహిం చనున్నట్లు, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. అంతరాలయ దర్శనాలు ఉండవని తేల్చిచెప్పారు. ఎలాంటి రాజకీయపరమైన ప్రోటోకాల్ కూడా ఉండబోదని స్పష్టం చేశారు. పోలీసు కమిషనర్ డా. ఎ.రవిశంకర్‌తో కలిసి స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మే 10న జరిగే లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని అందులో భాగంగా 6 కి.మీ. మేర బారికేడ్లు వేశామని పేర్కొన్నారు. క్యూ లైన్లలో భక్తుల రద్దీ ఎక్కువ కాకుండా కొన్నిచోట్ల హోల్డింగ్ పాయింట్లు పెట్టామని తెలిపారు. భక్తులకు తాగునీరు అందించే నిమిత్తం 160 ప్రాంతాలను గుర్తించి అక్కడ చర్యలు చేపట్టామన్నారు. క్యూ లైన్లలో ఎండ వేడిమి లేకుండా షామియానాలు ఏర్పాటు చేశామని, సుమారు 29,500 మంది భక్తులకు సరిపడా షామియానాలు ఏర్పాటు చేశామని వివరించారు. టిక్కెట్లను స్కాన్ చేసేందుకు అనువుగా 10 స్కానర్లను సమకూర్చామని, టిక్కెట్ల రీ సైక్లింగ్ జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 వరకు అనువంశిక ధర్మకర్తలకు, దేవాదాయ శాఖ నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే వారికి మాత్రమే అంతరాలయ దర్శనాలు ఉంటాయని మిగిలిన వారికి ఉండవని స్పష్టం చేశారు. రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి నీలాద్రి మెట్టు వరకు పంపిస్తామని చెప్పారు. రూ.1000, రూ.300, ఉచిత దర్శనాలు 3.30 గంటల నుంచే ప్రారంభమవుతాయన్నారు. సాయంత్రం 3.00 నుంచి 4.00 మధ్యలో సేవకులకు, 4.00 నుంచి 5.00 మధ్యలో విభిన్న ప్రతిభావంతుల దర్శనాల కోసం ప్రత్యేక స్లాట్ కేటాయించామని వివరించారు.

చందనోత్సవం సందర్భంగా వచ్చే భక్తులను ప్రభావితం చేసేలా ప్రచారాలు చేస్తే గనుక సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని విలేకరుల సమావేశంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున హెచ్చరించారు. మతపరమైన ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయకూడదని, అలా కాకుండా ఎవరైనా మితిమీరి ప్రవర్తిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. క్యూ లైన్ల వద్ద గానీ, భక్తులు వేచి ఉండే వద్ద గానీ ఎవరూ ఎలాంటి ప్రచారాలు చేయరాదని స్పష్టం చేశారు. దీన్ని పర్యవేక్షించేందుకు అనువుగా ఎంసీసీ బృందాలను అక్కడ నియమిస్తామని పేర్కొన్నారు. గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని పోలీసు కమిషనర్ డా.ఎ.రవిశంకర్ పేర్కొన్నారు. సుమారు 2,000 మంది పోలీసు సిబ్బందిని విధుల నిమిత్తం కేటాయించామన్నారు. భక్తులను కొండపైకి తీసుకెళ్లేందుకు, దిగువకు తీసుకొచ్చేందుకు 50 మినీ, 40 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు.

# ఒక్క ఛాన్స్ ఇవ్వండి: నాగోతి

విశాలాంధ్ర - భీమిలి: తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని భీమిలి నియోజకవర్గం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి అన్నారు. బకెట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ 6 నెలల కాలంలో అనేక ప్రాంతాలు సందర్శించడం జరిగిందని అనేక చోట్ల సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని సమ స్యలపై పూర్తి అవగాహన ఉందని ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే ఈ హామీలన్నీ నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి వారి అర్హతలు బట్టి ఉద్యోగాలు, మహిళలు భద్రత కోసం సీసీ కెమెరాలు, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు, మంచినీరు, రోడ్లు మరుగుదొడ్లు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# 9 నుండి ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర -గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ నేషనల్ టెక్నాలజీ డే సెలబ్రేషన్స్ 2024 సందర్భంగా నేవల్ సైన్స్ టెక్నలాజికల్ లాబొరేటరీలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు డాక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి మొత్తం 150 మోడల్‌లు వచ్చా యని, వాటిలో 50 మోడల్‌లను బహిరంగ సభలో ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వివరాలకు 9177601434, 853 9088872లను సంప్రదించాలని కోరారు.

# ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రచార హోరు

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి జనాలతో మమేకమవుతున్నారు. ఇప్పటికే ఒక దఫా నియోజకవర్గం మొత్తం కలియదిరిగిన అధికార పార్టీ అభ్యర్థి అదీప్‌రాజ్ మలి విడత ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం ఉదయం జీవీఎంసీ 96వ వార్డు పరిధిలోని పాత ఊరు రామాలయం, రాతి చెరువు, అయ్యప్ప కాలనీ, ప్రశాంతినగర్, పులగాలి పాలెం, నల్లక్వారి, మర్రిచెట్టు కాలనీ, బీసీ కాలనీ దొగ్గవానిపాలెం తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు స్థానికతకు, స్థానికేతరులకు పోటీ అని అన్ని ఆలోచించి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దాడి ఉమా మహేష్, వైసిపి నాయకులు బయలు పూడి భగవాన్ జైరాం, శరగడం నరసింహమూర్తి, 94వ వార్డు కన్వీనర్ చిన్నారావు, గోవింద పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్‌షోలతో అదరగొడుతున్న అమర్నాథ్

విశాలాంధ్ర - గాజువాక : ఎన్నికల ప్రచార ముగింపు సమయం దగ్గరపడుతున్న తరుణంలో గాజువాక వైసిపి అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ రోడ్డుషోలతో అదరకొడుతున్నారు. నియోజకవర్గ యువతను అమర్నాథ్ వెంటే వున్నా అంటూ భారీ బైక్ ర్యాలీలో మద్దతు తెలుపుతున్నారు. బుధవారం ఉదయం 79వ వార్డ్ అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు, 85వ వార్డ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ 85వ వార్డ్ క్యాన్సర్ హాస్పిటల్ దగ్గర రామాలయం నుండి ఫార్మాసిటీ కాలనీ సెక్టర్ 1,2 నుండి అగనంపూడిలో ప్రతీ వీధిలో ప్రచారం నిర్వహించారు. అమర్నాథ్ రాకతో స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆయనకు స్వాగతం పలికారు.

పోలింగ్‌కు సమాయత్తం కండి: పిలుపు

ప్రచారం ఘట్టం తుది దశకు చేరుకుందని, ఇక అందరూ పోలింగ్‌పై దృష్టి పెట్టాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ముగిసే వరకు పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. ఐదు రోజులపాటు మీరంతా కష్టపడితే మళ్ళీ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అప్పుడు మీ అందరికీ తాను అండగా ఉంటానని అమర్నాథ్ భరోసా ఇచ్చారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాజువాక సభలో చేసిన ప్రసంగం ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేసిందని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో జగన్మోహన్ రెడ్డి పూర్తిగా క్లారిటీ ఇచ్చారని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తేనే ప్లాంట్‌కు మనుగడ ఉంటుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. పార్టీ కార్యకర్తలు ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేసే విధంగా కోరాలని అమర్నాథ్ సూచించారు. ఈ బైక్ ర్యాలీలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, గాజువాక ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, బలిరెడ్డి నాగేశ్వర రావు, మామిడి శ్రీను, గోలగని శ్రీను, ఇల్లపు వాసు, గుర్రం శ్రీను, సమర, రమణ, మురళి, జగదీష్ రెడ్డి, సూర్యప్రకాష్, బోర సోమునాయుడు, హర్ష, కోసిరెడ్డి రమణ, సత్యవేణి, సత్యవతి పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన అప్పన్న ఆలయం

విశాలాంధ్ర - సింహాచలం: గంధం అమావాస్య సందర్భగా ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామివారిని ఉత్తరాంధ్ర జిల్లాల బెస్త వారు కుటుంబ సభ్యులతో కిటకిట లాడింది. చందనోత్సవం ముందువచ్చే అమావాస్య గంధం అమావాస్య పురస్కరించుకొని ఉత్తరాంధ్ర, ఒడిశా, సముద్రపు తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు సింహాద్రి అప్పన్న దర్శనం చేసుకున్నారు. మత్స్యకారులు సముద్రపు వేటకు వెళ్లే ముందు సింహాద్రి అప్పన్న దర్శించుకుంటారు ముందుగా పుష్కరిణిలో స్నానం ఆచరించి స్వామివారి దర్శనానికి రావటం ఆనవాయితీ, వచ్చిన ఆదాయంలో కొంత ఆదాయాన్ని స్వామి వారి హుండీలో వేయటం భాగంగా భావిస్తారు. కొండక్రింద ఆడవివరం కో- అపరేటిక్ బ్యాంక్ డైరెక్టర్ బంటుపిల్లి మహేష్ బృందం ఆరు వేల మంది భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

# గాయత్రి కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆంధ్ర యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లుగా ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల డైరెక్టర్ బెల్లనా రామకృష్ణ బుధవారం వెల్లడించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కళాశాల నుంచి మొదటి సెమిస్టర్‌కు హాజరైన విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించారన్నారు. శత శాతం ఫలితాలతో ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో ఉత్తమ కళాశాలగా గాయత్రీ డిగ్రీ కళాశాల నిలిచిందన్నారు. కళాశాల ప్రధానాచార్యులు దుక్క అప్పలరాజు మాట్లాడుతూ తమ కళాశాల దశాబ్ద కాలంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దీనిలో భాగంగానే శత శాతం ఫలితాలను కళాశాల దక్కించుకుందన్నారు. ఈ మేరకు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు మన్యాల భూమిక, కడియం దేవి, కొట్యాడ రమ్య, దొంతల అఖిల, వెన్ని శ్రావణిలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల కరెస్పాండెంట్ వై.వెంకటరావు, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, కార్మికుల సంక్షేమమే ధ్యేయం

## వైసీపీకి వి.వి.వామనరావు రాజీనామా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివి వామనరావు విమర్శించారు. మేఘాలయ హెూటల్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎటువంటి న్యాయం జరగలేదని, దీని కారణంగా తాను వైసీపీ సభ్యత్వానికి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు వివి వామనరావు ప్రకటించారు. వారం రోజుల్లో సి.పి.ఎస్. రద్దు చేస్తానని తంచన్‌గా ఇంక్రిమెంట్ జమ, కేంద్రం ప్రకటించిన వెంటనే డి.ఏ ఎఫెక్ట్, ఉద్యోగులు అడగకుండానే ఇన్ టైంలో పిఆర్‌సి ప్రకటిస్తామని, ఎంప్లాయిస్‌కి మెరుగైన వైద్యం వంటి అనేక హామీలు ఇచ్చారని, తీరా అధికారం చేపట్టాక అమలు చేయ కపోవడం దారుణమన్నారు. హామీలు అమలు చేయకపోగా ప్రతినెల 1వ తేదీన ఉద్యోగులకు జీతం, పెన్షన్ వాళ్లకు పెన్షన్ రావడం లేదని వాపోయారు. ఈ ఎన్నికల్లో జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలో సైతం ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తామని గాని, ఏ కారణాల వల్ల ఉద్యోగులకు న్యాయం చేయలేదో వివరించడం గాని, ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు చేసే ప్రయోజనాల విషయంలో హామీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు ఎం.హనుమంతరావు, పి.రామారావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి 1వ వార్డు టీడీపీకి చెందిన సీనియర్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. టీడీపీ సీనియర్ నాయకులు తమ్మిన రమేష్ ఆధ్వర్యంలో మరికొంతమంది నాయకులు భీమిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంమ్మెల్యే అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదం మహేష్, పడాల రమణ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రోజు రోజుకీ ఇతర ప్రధాన పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని వైసీపీ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం 90వ వార్డులో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో సీతారామరాజు నగర్ కాలనీలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవల్లపాలెంలో వైసీపీ ప్రచారం



విశాలాంధ్ర - కొమ్మాది: విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మిని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా, అవంతి శ్రీనివాసరావుని ఎమ్మెల్యేగా గెలిపించాలని జీవీఎంసీ ఆరో వార్డులో మధురవాడ రేవల్లపాలెంలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పిళ్ళా సత్యనారాయణ, వైసీపీ ఎన్నారై విభాగం నాయకులు చంద్రహాస్, వైసీపీ విశాఖ ఐటి వింగ్ ప్రధాన కార్యదర్శి పిళ్ళా సూరిబాబు, రాష్ట్ర నగరాలు కార్పొ రేషన్ డైరెక్టర్ వాండ్రాసి శ్యామల, వాండ్రాసి సూరి అప్పారావు, బెవర బాపూజీ, కృష్ణ, బాను, అప్పలకొండ, రాజు పాల్గొన్నారు.

# చందనోత్సవం ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి నిజరూప దర్శనం (చంద నోత్సవం) ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈఓ ఎస్.శ్రీనివాస మూర్తి తెలిపారు. దేశ, విదేశ, రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు సింహాద్రి అప్పన్న చందనోత్సవానికి తరలివస్తారని తెలిపారు. భక్తులకు సరిపడా క్యూ లైన్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వేడి పాలు, బిస్కెట్లు సరఫరా మొదలైనవి జీవీఎంసీ ఏర్పాటు చేస్తోందని అన్నారు. కొండపైన, పలుచోట్ల మొబైల్ టాయిలెట్లు వాటికి నిరంతరం నీటి సరఫరా, భక్తులకు అసౌకర్యం కలగకుండా రహదారి పొడవునా విద్యుత్ దీపాలు, టౌన్ ప్లానింగ్ అధికారులు భక్తులకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు, దర్శన మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు.

# జగన్ నాటకాలు ప్రజలకు తెలుసు

## ఎన్డీఏ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - గాజువాక/పెదగంట్యాడ: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ఆడుతున్న డ్రామాలు, నాటకాలు అర్థం చేసుకోలేనంత అమాయకులు ప్రజలు కాదని గాజువాక నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం 75వ వార్డులో ఇంటింటికి ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ గురించి నీతులు చెప్తున్న జగన్మోహన్ రెడ్డి గంగవరం పోర్ట్‌లో ఉన్న ప్రభుత్వ వాటాను కారు చౌకగా అమ్మడం వెనక జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణంపై ఈ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిశ్రమకు గాని, కార్మికులకు గాని, నిర్వాసితులకు గాని ఏ కష్టం వచ్చినా నారా చంద్రబాబు నాయకత్వంలో అనేక సందర్భాలుగా ఆదుకున్న చరిత్ర టీడీపీకి ఉందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో స్టీల్ ప్లాంట్ కార్మి కులను, నిర్వాసితులను గుండెల్లో పెట్టుకుని కాపాడు కుంటామని భరోసా ఇచ్చారు. గాజువాక వైసీపీ ఎన్నికల సభలో స్థానిక సమస్యలు అయినటువంటి అగనంపూడి టోల్గేట్, గంగవరం, దిబ్బపాలెం మత్స్యకారుల సమస్యలు గానీ, అదాని పోర్ట్ కార్మికులు చేస్తున్న ఆందోళనపై నిర్వాసితుల భవిష్యత్తు పైన గాజువాక భూ సమస్యపైన గానీ, ప్రస్తావించకుండా దాటవేశారు అని ఆక్షేపిం చారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, ఇన్చార్జ్ పులి వెంకటరమణారెడ్డి, వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు, ప్రధాన కార్యదర్శి దొమ్మేటి పెరుమాలు, జనసేన వార్డ్ ఇన్‌చార్జ్ కోన చిన అప్పారావు, బీజేపీ అధ్యక్షులు కిలాని ముసలయ్య, మొలకపల్లి పెంటయ్య, బిజెపి నాయకులు మల్కపల్లి ప్రకాష్, వీర మహిళ జ్యోతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకే బ్రాహ్మణుల మద్దతు

నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ, పి.వి.నారాయణ, ఎన్.సుబ్రహ్మణ్యం, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు పూర్ణానంద శర్మ, కోడూరు సుశీల పాల్గొన్నారు.

విశాలాంధ్ర – విశాఖ సిటీ: వైయస్ హయాంలోనూ ఇప్పుడు కూడా జగన్ మోహన్ రెడ్డి హయాంలో బ్రాహ్మ ణులకు చట్ట సభల్లో అవకాశం కలిగిందని ఈ ఎన్నికల్లో బ్రాహ్మణులంతా వైసీపీ వెంటే నడుస్తారని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్వాలాపూడి శ్రీకాంత్ స్పష్టం చేశారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 780 కోట్లు బ్రాహ్మణులు అభ్యున్నతికి ఈ ప్రభుత్వం నిధులు వెచ్చించిందన్నారు. బ్రాహ్మణులు 50 వేల మంది ఇప్పుడు ఈ ప్రభుత్వం ద్వారా 3 వేల పెన్షన్ తీసుకుంటున్నారన్నారు. బ్రాహ్మణులకు వంశ పారంపర్య హక్కు వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిందని, బ్రాహ్మణుడు జీవించే వరకు ఆలయాల్లో సేవ చేసే అవకాశం జగన్ ప్రభుత్వం కల్పించిందన్నారు. బ్రాహ్మణుల హక్కు కాల రాసింది చంద్రబాబు అని వారి ఆత్మహత్యలకు చంద్రబాబు కారణం అయ్యారని ఆరోపించారు. ఐవిఆర్ కృష్ణారావును అతిగా కించపరిచారని, చంద్రబాబు హయాంలో తమకి పదవులు దక్కలేదని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ

# ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేసే శక్తులను ఓడిద్దాం

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ముస్లిం మైనార్టీలకు ప్రస్తుతం వర్తింప చేస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ కొన్ని పార్టీలు, కూటములు ప్రకటించడం అత్యంత దారుణమని, ఇటువంటి యత్నాలు చేస్తున్న వారిని ఎవరూ క్షమించరని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝూన్సీ అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబాటుతనంలో ఉన్న ముస్లిం మైనార్టీలకు మేలు చేసి, వారి జీవన ప్రమాణాలను పెంచే ందుకు దోహదం చేసేలా దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి రిజర్వేషన్లను కల్పించారని ఇప్పుడు వాటికి విఘాతం కల్పించే యత్నాలు చేస్తున్న వారికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆమె పిలుపు నిచ్చారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలిచి మరోసారి సిఎంను చేసుకోవాలని ఆమె కోరారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని న్యూ రైల్వే కాలనీలోని ఒక ప్రైవేటు హెూటల్‌లో బుధవారం జరిగిన వివిధ మసీదులు ఇమాములు, మౌలానాలా ఆత్మీయ సమా వేశంలో డా.బొత్స ఝూన్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను గతంలో ఎంపిగా ఉన్న సందర్భంలో మక్కా నుంచి పవిత్ర జలాలు (జం జం జలాలను) విమానాల్లో అనుమతించే విషయాన్ని పార్ల మెంటులో ప్రస్తావించి, అది ఆచరణ రూపం దాల్చడానికి క్రియాశీలకంగా పనిచేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. అంతే కాకుండా ప్రస్తుతం సమాజాన్ని విచ్ఛినం చేస్తూ..రామ్ రహీమ్‌గా కలిసిమెలిసి జీవించే మన సంస్కృతికి విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తున్న వారికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని కోరారు. రిజరేషన్లను రద్దు చేస్తామని ప్రకటించిన పార్టీలకు మద్దతుగా కూటమిలో ఉన్న పార్టీలకు ఓటు వేస్తే తీరని అన్యాయం జరుగుతు ందన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేసుకుని పురోభివృద్ధి సాధిస్తే టూరిజం, పరిశ్రమలు, విద్య, వైద్య, ఇన్ఫ్రా, ఐటి, సేవారంగం, షిప్పింగ్ ఇలా ఎన్నో రంగాల్లో ఉత్తరాంధ్ర అగ్రగామిగా రూపొంది, వేలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆమె వివరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆశీస్సులతో పార్లమెంటుకు పోటీ చేస్తున్న తనను, అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వైయస్ఆర్సీపి మైనార్టీ విభాగపు నాయకులు ఫారూఖీ, మహ్మద్ నాసిర్, బర్కత్ అలీ పాల్గొన్నారు.

# వైసీపీని సాగనంపేందుకు ప్రజలంతా సిద్ధం

## సీఎం రమేష్ నాయుడు

విశాలాంధ్ర – పెందుర్తి: వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని అనకాపల్లి ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన నేత బాలాజీ రవి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశాన్ని పెందుర్తి, ఆర్ఆర్ వెంకటాపురం జంక్షన్, బాలాజీ హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ నాయుడుతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు, టీడీపీ ఇన్‌చార్జ్ గండి బాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కేంద్రంలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ వస్తారని, తద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 శాతానికి పైగా ఉద్యోగులు ఎన్డీఏ కూటమి ఓటేశారని సీఎం రమేష్ నాయుడు పేర్కొన్నారు. పెందుర్తిలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పరిశీలించిన ఆయన పలువురు ఉద్యోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తానా అధ్యక్షుడు జయశంకర్ మాట్లాడుతూ సీఎం రమేష్ కార్యనిర్వాహన దక్షుడని, ఆయన ఎంపీ అయితే అనకాపల్లి రూపురేఖలే మారిపోతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు సేనాపతి వసంత శంకర్రావు, రాపర్తి కన్నా, బల్ల శ్రీను, ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# భీమిలి అభివృద్ధి టీడీపీతోనే... సీఎం జగన్ జూన్ 4న రాజీనామా ఖాయం

## భీమిలి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: మేనిఫెస్టో అమలు టీడీపీ అధిక ప్రాధాన్యమిస్తుందని భీమిలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఎంవీపీ కాలనీలో గల తన కార్యాలయంలో భీమిలి మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. అనంతరం గంటా మీడియాతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేశారని విమర్శించారు. మళ్లీ జగన్ అధికారంలోకి రాకూడదన్నదే కూటమి లక్ష్యమన్నారు. కూటమి తరఫున ప్రధాని నరేంద్ర మోడీ, హెం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి గడ్కారీ, పవన్ కల్యాణ్ విస్తృత ప్రచారం చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్రాలో సంయుక్త ప్రచారం చేస్తున్నామని, అన్ని చోట్లా ప్రజల నుంచి స్పందన బాగుందని తెలిపారు. కూటమి విజయంతో జూన్ 4న జగన్ రాజీనామా చేస్తారని గంటా జోస్యం చెప్పారు. వైసీపీ మేనిఫెస్టో 'కొత్త సీసాలో పాత సారా'లా ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో అమ్మ ఒడి ఒక్కరికే అని, ఇంట్లో ఎందరు పిల్లలు వుంటే అందరికీ వర్తింపు చేసేలా టీడీపీ మేనిఫెస్టోలో పేర్కొన్నామన్నారు. రైతులకు సబ్సిడీ, నిరుద్యోగ భృతి ఇస్తాం అని చెప్పారు. కూటమి అధికారంలోకి రాగానే అధికారుల ద్వారా మేనిఫెస్టోను అమలు చేస్తామన్నారు. అలాగే పంచ గ్రామాలు, ఇనాం సమస్య పరిష్కారం చేస్తామని, భోగాపురం ఎయిర్‌పోర్టుతో భీమిలి అభివృద్ధి చెందుతుం దన్నారు. విశాఖ నగరంపై ఒత్తిడి తగ్గేలా భీమిలి టౌన్ షిప్పు రూపొందించడమే కాక, ఉత్తమ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతాం అని ప్రకటించారు. వైసీపీ హయాంలో పంచ గ్రామాలు సమస్య మీద సమీక్ష జరగలేదన్నారు. కూటమి అధికారంలోకి వస్తే భీమిలి బీచ్ రోడ్డు ఆరు లైన్లకు విస్తరణ చేసి, ఐటీ రాజధానిగా భీమిలిని తీర్చిదిద్దుతామన్నారు. మినీ పోర్టు జెట్టి ఏర్పాటు చేస్తామని చెప్పారు. క్రీడలు అభివృద్ధికి స్టేడియం ఏర్పాటు చేయడంతో పాటు భీమిలి, తగరపు వలసలో యూజీడీ, కోల్డ్ స్టోరేజి నిర్మిస్తామన్నారు. జాతరలో వృత్తిదారులకు ప్రదర్శనలకు అనుమతి, నైట్ బజార్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ ఉత్సవ్ టీడీపీ హయాంలో ఐదు కోట్లు ఖర్చు చేశామని గుర్తు చేశారు. పద్మనాభంలో గల పాండ్రంగిలో బ్రిడ్జి కడతామని, అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు పనులు పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. మధురవాడలో సమీకృత మాస్టర్ ప్లాన్, భీమిలి లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. చిట్టివలస, జుట్ మిల్లు సమస్య పరిష్కారం చేస్తామని చెప్పారు. భీమిలిలో టీడీపీ హయాంలో రూ.3,500 కోట్లతో గతంలో అభివృద్ధి చేశామని చెప్పారు. ఈ సమావేశంలో భీమిలి టీడీపీ ఇన్చార్జి కోరాడ రాజ బాబు, కొయ్య ప్రసాద్ రెడ్డి, విజయ్, భీమిలి బీజేపీ ఇంఛార్జి రామానాయుడు, జనసేన నేత శాఖరీ శ్రీను పాల్గొన్నారు.

# పరవాడలో గుంటూరు ప్రచారం

విశాలాంధ్ర – పెందుర్తి: స్వతంత్ర అభ్యర్థిగా పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు పరవాడ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సతీమణి భారతి ఇతర కుటుంబ సభ్యులు అభిమానులు మద్దతుదారులతో కలిసి పరవాడ సినిమా హాల్ జంక్షన్, సబ్ స్టేషన్ కూడలి, కలపాక, నమ్మిదొడ్డి, స్వయంభు తదితర గ్రామాలలో పర్యటించిన నరసింహారావు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తన ఎన్నికల మేని ఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పెందుర్తి నియోజకవర్గం మన అభివృద్ధి అనే నినాదంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. పెందుర్తి నియోజకవర్గంలో తరతరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమ స్యలను ప్రధాన పార్టీలు పట్టించుకోలేదని తనకు అవకాశం ఇస్తే ఏడాదిలోనే వాటిని పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా పరవాడ మండలాన్ని వేధిస్తున్న కాలుష్యం సమస్యకు తక్షణ పరిష్కారం చూపాల్సి ఉందని పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పట్టాభిషేకం చేయండి

## – 19వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎంవీవీ

విశాలాంధ్ర – విశాఖ సిటీ: కష్ట కాలంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకుందామని తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పిలుపునిచ్చారు. 19వ వార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. అన్ని వర్గాల ప్రజలకి సీఎం జగన్ అండగా నిలిచారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే మరల జగనే సీఎం కావాలని స్పష్టం చేశారు. పెదజాలరిపేటలో జరిగిన ఈ కార్యక్ర మంలో వార్డ్ వైసీపీ ఇన్‌చార్జి సూరాడ వెంకట లక్ష్మి దాస్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పివి నారాయణ, గణేష్, మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## జోన్ 3లో నేడు త్రాగునీటి సరఫరాకు అంతరాయం

### – జివిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం :: మహా విశాపట్నం నగరపాలక సంస్థ జోన్ 3 పరిధిలో గల మంచినీటి సరఫరాచేయు ప్రధాన పైపులైన్ మరమ్మతులకు గురైనందున 9వ తేదీన జోన్ 3లో గల పలు వార్డులకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఆ యా వార్డు ప్రజలు న హ క రించ వలసి ందిగా జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్–3 పరిధిలో గల శ్రీనగర్ వెజిటేబుల్ మార్కెట్ వద్ద టి.ఎస్.ఆర్ నుంచి బ్లాక్–6 ,7 రిజర్వాయర్ కు మంచి నీటి సరఫరా చేయు జి.ఆర్.పి పంపింగ్ ప్రధాన పైప్ లైను మరమత్తులకు గురైనందున 8వ తేదీ బుధవారం మరమత్తులు జరుగుచున్నందున జోన్ 3 లో 09.05.2024 అనగా గురువారం నాడు ఈ దిగువ తెలిపిన ప్రాంతములకు మంచి నీటి సరఫరాలో అంతరాయము కలుగునని, సంబంధిత మరమ్మతులను పూర్తి చేయుటకు జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం యుద్ధ ప్రాతిపదికన చర్యలను చేపట్టిందని కమిషనర్ తెలిపారు.

గురువారం మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగు వార్డులు, ప్రాంతాలు.

వార్డ్ నెం 16 కే.ఆర్.యం కాలని, శివాలయం.

వార్డ్ నెం 22 న్యూ రేసపువానిపాలెం, పితాపురం కాలనీ, పితాపురం ఉడా క్వార్టర్స్, పితలవానిపాలెం, శివాజీపాలెం.

వార్డ్ నెం 23 మద్దిలపాలెం, ఆటో మొబైల్ రోడ్, కృష్ణ కాలేజీ రోడ్, మద్దిలపాలెం ఆర్.టి.సి డిపో రోడ్, గాయత్రి స్కూల్ రోడ్, పెద్ద నుయ్యి ఏరియా.

వార్డ్ నెం 24 చేతన్యనగర్ ఏరియా మొదలగునవి. కావున, ప్రజల త్రాగునీటికి అసౌకర్యము కలగకుండా ప్రత్యామ్నాయంగా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం టాంకర్లు ద్వారా మంచినీటిని సంబంధిత ప్రాంతాలకు సరఫరా చేయునని, పైన తెలిపిన ప్రాంతాలలో నగర ప్రజలు నీటి సరఫరాలో కలుగు అసౌకర్యానికి సహకరించవలసినదిగా కమీషనరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్వోలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఆర్వోలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన భూమిక పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. సంయమనం, సమయస్ఫూర్తి పాటిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఏ చిన్న తప్పు జరిగినా ఉపేక్షించేది లేదని.. అన్నింటికీ వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఎన్నికల సన్నద్ధతపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు అంశాలపై ఆర్వోలకు దిశానిర్దేశం చేశారు. సెక్టోరల్, రూట్ అధికారులతో సమన్వయం వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులు కల్పించాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చిన్నపాటి తప్పు కూడా జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం.. నిర్లిప్తత కుదరదని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియకు 48 గంటల ముందుగానే సైలెంట్

పిరియడ్ అమల్లోకి వస్తుందని ఎలాంటి ప్రచారాలు నిర్వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారం కూడా సైలెంట్ పరియడ్ లో భాగంగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. అయితే పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజున పత్రికల్లో ప్రచురించాలనుకునే ప్రకటనలకు తప్పకుండా ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్వోలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పలు అంశాలపై ఆర్వోలకు సూచనలు చేశారు. సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.ఎస్. విశ్వనాథన్ వివిధ నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీవీల కోసం వెస్టన్ డిజిటల్ కొత్త ఫీచర్లు

విశాలాంధ్ర/విశాఖపట్నం: సీసీటీవీ అప్లికేషన్ల అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్మార్ట్ వీడియో ప్రాముఖ్యత పెరిగింది. కెమెరాల శ్రేణితో, వినియోగదారు–స్నేహపూర్వక ఎంపికల నుండి అధునాతన కృత్రిమమేధస్సు (ఏఐ) ఇంటిగ్రేటెడ్ పరికరాల వరకు, భారతదేశంలో సీసీటీవీ మార్కెట్ 2028 నాటికి 3.30 బిలియన్ డాలర్ల నుండి 8.43 బిలియన్లకు గణనీయంగా వృద్ధి చెందుతుందని అంచనా. స్మార్ట్ వీడియో సెటప్ కోసం కీలకమైన భాగాలలో, ప్రత్యేక నిల్వ కీలక పాత్ర పోషిస్తుంది. సమర్థవంతమైన సీసీటీవీ ఆపరేషన్లకు 24/7 వీడియో క్యాప్చర్‌ను అందించడానికి అధికసామర్థ్యం గల నిల్వ పరిష్కారాలు అవసరం. ఆన్–కెమెరా మైక్రో ఎస్‌డీటీఎం కార్డు లేదా హార్డ్ డిస్క్ డ్రైవ్‌లు (హెచ్‌డీడీలు) ఉపయోగించుకున్నా, గణనీయమైన నిల్వలో పెట్టుబడి పెట్టడం తప్పనిసరి. వెస్టన్ డిజిటల్ అందించిన డబ్ల్యుడి (వెస్టన్ డిజిటల్) పర్పుల్ ప్రో, స్మార్ట్ వీడియో హెచ్‌డీడీ, గరిష్ఠంగా 22టీబీ నిల్వ సామర్థ్యాలను అందిస్తోంది, సీసీటీవీ సెటప్‌లకు అనువైన సహచరుడిగా నిలుస్తుంది. అదేవిధంగా, ఆన్–కెమెరా నిల్వఎంపిక, డబ్ల్యుడి పర్పుల్ ఎస్‌సీ క్యూడీ101 అల్ట్రాఎండ్యూరెన్స్ మైక్రో ఎస్‌డీ కార్డ్, 1టీబీ వరకు నిల్వ సామర్థ్యాలను అందిస్తుంది.

## అక్షయ తృతీయ సందర్భంగా ప్లాటినం ఆభరణాల ప్రత్యేక శ్రేణి

విశాలాంధ్ర –విశాఖ సిటీ: రానున్న అక్షయ తృతీయను పురస్కరించుకొని ప్లాటినం ఆభరణాల ప్రత్యేక శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు పీజీఐ ఇండియా ఎండీ వైశాలి బెనర్జీ చెప్పారు. ప్లాటినం ఆభరణాలు దాని 95 శాతం స్వచ్ఛత కాలాతీత సౌందర్యం ఉంటుందన్నారు. ఈ గ్రహం మీద ఉన్న అరుదైన స్వచ్ఛమైన లోహాలలో ఒకటి గా ప్లాటినం నిలుస్తుంది అన్నారు. ఇది ఎంతకాలమైనా వన్నె కోల్పోదని, స్వచ్ఛత కారణముగా ప్లాటినం ఆభరణాలను ప్రత్యేకంగా ఇష్టపడుతున్నారన్నారు. ప్లాటినం ఆభరణాలతో అక్షయ తృతీయను వేడుక చేసుకో వాలని చూస్తున్న వినియోగదారులు, ఎంచుకోవడానికి విభిన్న శ్రేణిని కలిగి ఉన్నామన్నారు. 'ప్లాటినం ఎవారా' వంటి మహిళల కోసం సమకాలీన ఆభరణాల తో పాటుగా, 'మెన్ ఆఫ్ ప్లాటినం' కింద పురుషుల కోసం ప్రత్యేకమైన స్టేట్మెంట్ ఆభరణాలు జంటల కోసం 'ప్లాటినం లవ్ బ్యాండ్'లుగా పిలువబడే అం దంగా రూపొందించబడిన లవ్ బ్యాండ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. పవిత్ర చిహ్నాలను కోరుకునే వారి కోసం ప్లాటినమ్‌లో దేవత లాకెట్టులు కూడా ఉన్నాయని చెప్పారు.

## చౌదరి కుటుంబీకులతో ఆత్మీయ సమ్మేళనంలో సిఎం రమేష్

విశాలాంధ్ర–గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్, పెందుర్తి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బుధవారం గోపాలపట్నం బాలాజీ స్కూల్ మైదానంలో చౌదరి కుటుంబీకులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు ప్రసంగిస్తూ రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే కేంద్రంలో నరేంద్ర మోడీ బలపర్చిన కూటమి అధికారంలోకి రావాలన్నారు. తనను గెలిపిస్తే అనకాపల్లిలో ఇండస్ట్రీ స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బాలాజీ గ్రూప్ అధినేత మండవ రవికుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏయూ ఈఈటిలో మోహన్‌కు 3వ ర్యాంక్

విశాలాంధ్ర – భీమిలి: ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇంజినీరింగ్ సెల్ఫ్ సపోర్ట్ విధానంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో తగరపువలసకు చెందిన గిడుతూరి మోహన్ సాయి సంపత్ 3వ ర్యాంక్ సాధించాడు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షలకు 4,349 విద్యార్థులు దరఖాస్తు చేయగా 3,952 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరికి సంబంధించిన ర్యాంకులను ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి, జేమ్స్ స్టీఫెన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరం వైసీపీలో చేరిన టిడిపి, జనసేన శ్రేణులు...

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : ఇటీవలే వైసీపీలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరిన ఆడారి దివ్య కళ

ఆధ్వర్యంలో బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో 26వ వార్డు లలితనగర్ కు చెందిన పలువురు టిడిపి, జనసేన నాయకులు మహిళాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి విశాఖ ఉత్తర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ పనిచేసి ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిచే విధంగా అందరూ కృషి చేయాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తమ అగ్రి టెక్ కార్యకలాపాలను విస్తరించిన కోరమాండల్

విశాలాంధ్ర– విశాఖ సిటీ: భారతదేశపు సుప్రసిద్ధ అగ్రి సొల్యూషన్స్ కంపెనీ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, సుప్రసిద్ధ క్లైమేట్–స్మార్ట్ టెక్నాలజీ పరిష్కారాల ప్రదాత ఎకోజెన్‌లో తమ పెట్టుబడిని పెంచినట్లు వెల్లడించింది. దాని పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ మరియు కార్పొరేట్ వెంచర్ క్యాపిటల్ విభాగం డేర్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా రూ. 24 కోట్ల పెట్టుబడి పెట్టింది. దీనితో, ఎకోజెన్‌లో తన వాటాను 3.13 శాతం వృద్ధి చేసుకుని 5.54 శాతంకి కోరమాండల్ పెంచుకుంది. భారత దేశంలోని 180,000 మంది రైతుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసిన సౌరశక్తి ఆధారిత నీటిపారుదల (ఎకోట్రాన్) మరియు కోల్డ్ చైన్ సిస్టమ్స్ (ఎకోఫ్రాస్ట్) వంటి వినూత్నమైన మరియు పర్యావరణ అనుకూల పరిష్కారాలకు ఎకోజెన్ ప్రసిద్ధి చెందింది.